# April-2021

చిత్తూరు వార్త 3/4

## స్వయంఉపాధివైపు యువత మొగ్గుచూపాలి

రేణిగుంట ఏప్రిల్ 2 ప్రభాతవార్త



యువత స్వయంఉపాధివైపు మొగ్గు చూపినప్పుడే ఆర్థికంగా స్థిరపడ గలరని రాస్ కృషివిజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్ర వేత్త, కేంద్రంహెడ్, శ్రీనివాస్‌అన్నారు. రేణిగుంట మండలం చైతన్య పురం రాస్ కృషి విజ్ఞానకేంద్రంలోశుక్ర వారంపట్టు పురుగులుపెంపకం, నైపుణ్య శిక్షణా తరగతులు, కృషివిజ్ఞానకేంద్రం, న్యూఢిల్లీకి చెందిన భారతవ్యవసాయ నైపుణ్యశిక్షణా మండలిసంయుక్తంగా ప్రారంభించాయి. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుపరిశ్రమ ఎంతో ప్రాముఖ్యత కలిగినదిగా పేర్కొన్నారు. పట్టుపరిశ్రమలోమెళకువలునేర్చుకుంటేయువతతాముఆర్థికంగా ఎదగడమేకాక ఎంతోమందినిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించగలర న్నారు. ప్రారంభోత్సవంలో శాస్త్రవేత్తలు పద్మజ, సుధాకర్, రాముకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 4/10



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

పుత్తూరు టౌన్, ఏప్రిల్ 23: స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం ఆధునిక వ్యవసాయ పద్ధతులపై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి కృషి విజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ... పంటల సాగులో నూతన వంగడాల విని యోగం పెరగాలన్నారు. సేంద్రియ సాగుతో అధిక లాభాలు సాధ్యమన్నారు. వ్యవసాయాధికారి నరేష్‌కుమార్‌రెడ్డి మామిడి, కొబ్బరి, బొప్పాయి పంటలను ఆశ్రయించే చీడపీడల నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకుడు రమేష్, ఏవో హరితకుమారి, చిత్తూరు రైతుశిక్షణ కేంద్రం అధికారి శశికళ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత నైపుణ్యాలను పెంచుకోవాలి

**తిరుపతి రూరల్ ఏప్రిల్ 9 ప్రభ న్యూస్:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం తిరుపతి అగ్రికల్చరల్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో జిల్లాలోని గ్రామీణ యువతకు మల్బరీ సాగు మరియు పట్టు పురుగుల పెంపకంపై కేంద్రంలో 25 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగా తిరుపతి రూరల్ మండలంలోని వేమూరు పంచాయతీలో ఉన్న అభ్యుదయ రైతు అయ్యప్ప నాయుడు వ్యవసాయ అనుబంధ రంగాల్లో అవలంభిస్తున్న వినూత్న పద్ధతులను తెలుసుకోవడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లోని సహ పరిశోధన సహాయకురాలు డాక్టర్ ఎల్ ప్రశాంతి విచ్చేసి ప్రస్తుత కోవిడ్ పరిస్థితుల్లో మిగతా రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగంమే తట్టుకుని నిలబడిందని కనుక గ్రామీణ యువత వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చినైపుణ్యాన్ని పెంచుకుని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని తెలిపారు. వానపాములు నుంచి ఎరువు తయారీ విధానం గురించి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్ చంద్రాయుడు, దేవకి తెగుళ్ల నివారణకు జీవ నియంత్రణ పద్ధతులు గురించి, శ్రీమతి పద్మజ నూతన సాంకేతిక పద్ధతులను గురించి క్షేత్ర స్థాయిలో సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామీణ యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ ప్రశాంతి, శ్రీనివాసులు, పద్మజ, చంద్రాయుడు, దేవకి, మరియు గ్రామీణ యువత పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు తదితరులు

ఆంధ్రప్రభ Sat, 10 April 2021
https://epaper.prabhanews.com/c/59679166

చిత్తూరు వార్త 3/4

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

స్థానిక శ్రీ శక్తిభవనంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లా డుతూ సజ్జలు నూతన వంగడాలు, చెరుకు, తోటల యజమాన్యం గురించి వివరించారు. అనంతరం హార్టికల్చర్ ఆఫీసర్ నరేష్ కుమార్ రెడ్డి మామిడి, కొబ్బరి, బొప్పాయిలలోచీడపీడల నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో పుత్తూరు సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్, వ్యవసాయ అధికారి హారిత కుమారి, చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం అధికారి శశికళ, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.